మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శనివారం | 22 | జూలై | 2023 | పేజీలు : 6

## పొంగి పొర్లుతున్న అర్కండ్ల వాగు

5 లో



# అలుగు పారుతున్న కొత్తపల్లి పెద్ద చెరువు



### చేపల కోసం పోటీపడ్డ జనం

కొత్తపల్లి, జులై 21 (మనం న్యూస్)ః గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొత్తపల్లి పట్టణంలోని పెద్ద చెరువు పరవల్లు తొక్కుతూ అలుగు పారుతోంది. ఈ సందర్భంగా చెరువు సమీపంలోని రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు జాగ్రత్త చర్యలను పర్యవేక్షించారు. బ్లూ కోర్టు పోలీసులను ఏర్పాటు చేయించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా తగు చర్యలు చేపట్టారు. చెరువులోకి నీరు అధికంగా చేరడంతో చేపలు ప్రవాహంతో పాటు రోడ్డు వెంట కనిపించాయి. దీంతో జాలర్లు చేపలను పట్టి అక్కడే విక్రయించారు. ఇక్కడి చేపలను కొనేందుకు కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు బారులు తీరారు. పుష్కలంగా చేపలు లభించడంతో జాలర్లు కిలో 40 నుంచి 50 రూపాయల వరకే విక్రయించడంతో వాటిని కొనుగోలు చేసేందుకు క్యూ కట్టారు.

**అత్యవసరముంటేనే బయటకు రావాలి**

**ఃమున్సిపల్ చైర్మన్ రుద్రరాజు**

నిరాటంకంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు తెలిపారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాలు సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చే స్తున్నా, అన్నదాతల్లో ఆనందాన్ని రేకెత్తిస్తున్నాయన్నారు. ఇంత కాలం వర్షాలు లేకుండా నిరాశకు గురైన రైతుల్లో ఈ వర్షాలు ఆశలను రేకెత్తించాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో చెరువుల్లో చేపపిల్లలను వదలే కార్యక్రమం నిర్వహించడం వల్ల జాలర్లలో ఆనందం వ్యక్తమవుతోందని, పుష్కలంగా చేపలు లభిస్తున్నాయన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రాజన్న సిరిసిల్ల, జులై 21 (మనం న్యూస్): జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. శుక్రవారం

### కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉదయం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేరు, మూల వాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయాలు, చెరువులు, వాగుల ,ప్రాజెక్టుల వద్దకు ఎవరు వెల్లద్దని సూచించారు. అదేవిధంగా మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని అన్నారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉండే నివాసాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రమాదకరంగా వరద నీరు ప్రవహిస్తున్నందున లెవెల్ వంతెనలు ఉన్న వాగుల వద్ద బారి కేడ్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా,ప్రజలు వెంటనే స్థానిక రెవెన్యూ , పోలీస్ అధికారుల కు సమాచారం అందించాలన్నారు. భారీ వర్షం, బలమైన గాలుల సమయంలో విద్యుత్ తీగలు,స్తంభాలు, **మిగతా 2లో..**

## ఎగువ వరద నీటితో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ కర్ణన్



కరీంనగర్, జులై 21 (మనం న్యూస్)ః భారీగా కురుస్తోన్న వర్షాలతో ఎగువ నుండి లోయర్ మానేరు డ్యామ్ లోకి వచ్చి చేరుతున్న వరద నీటి పట్ల ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. శుక్రవారం నగర సమీపంలోని లోయర్ మానేరు **మిగతా 2లో..**

## బిఆర్ఎస్ అంటేనే భరోసా

### మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, జులై 21(మనం న్యూస్): బిఆర్ఎస్ అంటే భరోసా ఇచ్చే పార్టీ అని, కెసిఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, భాగస్వామ్యం కావడానికి యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి, గుల్లకోట గ్రామాలకు చెందిన యువకులు ధర్మపురి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరగా మంత్రివారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ మే రెండు కళ్ళు గా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లకోట, చర్లపల్లి గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన రజక సంఘం నాయకులు



గోదావరిఖని, జూలై 21 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్‌ను రామగుండం రజక సంఘం నాయకులు శుక్రవారం కలిసి తమ సమస్యలు తెలిపారు. 60 సంవత్సరాల నుండి రజకులు ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని, రామగుండం కార్పొరేషన్ లోని ఉన్న దోబీగాట్లను,భూములను కులవృత్తి చేసే రజకులకు చెందే విధంగా చూడాలని కోరారు.దోబీగాట్లకు భూములు,రజక భవనాలకు స్థలం కేటాయించాలని,రజకుల అభివృద్ధి కొరకు కావలసిన నిధులు వచ్చేలా చూడాలని విన్నవించుకున్నారు .రజకులకు ఇండ్ల స్థలాలు ఇస్తే వారికి చెందకుండా కబ్జాలకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మా రజకులకు కేటాయించిన భూములు కబ్జాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను వేడుకున్నారు. తెలంగాణ రజక సేవా సంఘం వ్యవస్థాప అధ్యక్షులు పాలడుగుల కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ రజక సేవా సంఘం నాయకులు బొడ్డు పెల్లి నారాయణ,ముప్పు రాజమౌళి, పెనుగొండ వెంకటయ్య,కొత్తపెల్లి రాజు,రాపాల మల్లయ్య, నగునూర్ కనకయ్య, పొన్నం కుమార్,ముక్కెర భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలన్నారు. అలాగే తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టకోవద్దు అని సూచించారు. ప్రజలందరూ ఈ వర్షా కాలంలో జిల్లా యంత్రాంగం సూచనలు, సలహాలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు:**

భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. 24 గంటలు ఈ కంట్రోల్ రూం పనిచేస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం, సమాచారం అందించేందుకు ప్రజలు కంట్రోల్ రూం 9398684240 నంబరులో సంప్రదించాలన్నారు.

**: అధికారులు అందుబాటులో ఉండాలి:**

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు జిల్లా , క్షేత్ర అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ముగిసే వరకూ స్థానికంగానే అందుబాటులో ఉంటూ వర్ష పరిస్థితిని కనిపెట్టుకొని ఉండాలన్నారు.

## ఎగువ వరద నీటితో అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

డ్యాం ప్రధాన గేట్ల వద్ద నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరాయంగా కురు స్తోన్న వర్షాలతో ఎగువ నుండి మానేరు డ్యాంలోకి నీరు వచ్చి చేరుతుందన్నారు. ప్రస్తుతానికి నీటి నిల్వ సాధారణ స్థాయి లోనే ఉన్నప్పటికి, ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిం చాలని, భారీగా నీరు వచ్చి ప్రమాదస్థాయిని దాటినట్లయితే మానేరు గేట్లను ఎత్తడానికి తగిన ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలని, లోతట్టు ప్రాంతం ప్రజలు, అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శివకుమార్ , ఈఈ నాగభూషణం ,తహసీల్దార్ సుధాకర్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కరీంనగర్ కలెక్టర్ కర్ణన్



కరీంనగర్ బ్యూరో, జులై 21 (మనం న్యూస్): భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నట్లు వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి ఫోన్ నెం. టోల్ ఫ్రీ నంబరు 18004254731కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పురాతన, శిథిల భవనాల గోడలు కూలే పరిస్థితులు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల న్నారు. చెరువులు, వాగుల్లోకి ప్రజలు వెళ్ళకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి 24 గంటలు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు తహశీల్దారులు, ఎంపిడిఓ, ఎంపివోలు మున్సిపల్ కమిషనర్లు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్క్వార్టర్లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఆయన అన్నారు. పరిస్థితులు మెరుగుపడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వర్టులు, రోడ్లపై ప్రవాహాలు వున్నచోట రహదారిని మూసివేయాలని, ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు కే మహేశ్వర్, హరి సింగ్, తహసిల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైశ్యులకు ప్రాధాన్యతనివ్వాలి

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ రాజన్న



జమ్మికుంట, జులై 21 (మనం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థులు గా వైశ్యులకు సీట్లు కేటాయించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ తాటిపల్లి రాజన్న అన్నారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వైశ్యులకు రాజకీయంగా ఎలాంటి ప్రాతినిధ్యం లేదన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా వైశ్యులకు కేటాయించింది మాత్రం ఒకే ఒక అసెంబ్లీ సీట్ అన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిదని పార్టీలకు అతీతంగా సేవా రంగంలో ముందు నిలిచి చేసేది ఆర్యవైశ్యులు మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి అగ్రకులాల్లో ఒకటైన వైశ్యులకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని అప్పటి మంత్రులు హరీష్ రావు కొప్పుల ఈశ్వర్ గంగుల కమలాకర్ హుజురాబాద్ నియోజకవర్గం వైశ్యులకు హామీ ఇచ్చారని ఇప్పటివరకు ఆ హామీ హామీగానే ఉందని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు వైశ్యుల అందరి కళ అని అయిన అన్నారు. వైశ్య సామాజిక వర్గంలో ఎంతో మంది పేదవారు ఉన్నారని వారికి కూడా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నివేషణ స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. రాజకీయంగా వైశ్యులు ఎదిగితే తప్ప వారికి న్యాయం జరగదని తప్పకుండా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్య మంత్రిని కోరారు. వైశ్యులు ఎప్పుడు కూడా అధికార పార్టీకి అండగా ఉంటారని వారి సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి చొరవ చూపాలని ఆయన కోరారు. ముఖ్యంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఎన్నికల లోపు ఏర్పాటు చేసి వైశ్యులను ఆదుకోవాలని రాజన్న కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పుల్లూరు శ్రీనివాస్ కమలాపూర్ పట్టణ అధ్యక్షుడు మునీందర్ కమలాపూర్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టులో వర్షానికి కుప్పకూలిన నిరుపేద ఇల్లు



శంకరపట్నం, జులై 21 (మనం న్యూస్): శంకరపట్నం మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలోని రోడ్లు జలమయమై పోయాయి. రోడ్లపై నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో కొత్తగట్టు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ రఫీ ఇల్లు పూర్తిగా కూలిపోయి నేలమట్టమయింది. ఇంటి యజమాని రఫీ జీవనోపాధి కోసం ఆటో నడుపుతూ అలుగూరులో నివాసముంటున్నాడు. భారీ వర్షాల కారణంగా ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో భోరున విలపిస్తున్నాడు. ఇల్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం వాటిల్లలేదు. వర్షాల కారణంగా ఉన్న ఇల్లు కూలిపోయిన ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



కరీంనగర్, జులై 21 (మనం న్యూస్): ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఓటమి ఎరుగని నాయకులని, తొమ్మిది సార్లు శాసనసభకు ఎన్నికై రికార్డు సృష్టించారని తెలిపారు. ఆయన మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించాలని, ఆయన సారథ్యంలో దేశంతో పాటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీడి రమేష్,దన్న సింగ్, ఎండి చాంద్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షేక్ శేహెన్ష,మహమ్మద్ భారీ,అష్రఫ్ ఖురేషి,గాదె శివరాం,ఇమామ్, నర్సింహ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అజ్మత్,నదీమ్,ఇమ్రాన్,కమల్ తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి ఉత్తర తెలంగాణ టేబుల్ టెన్నిస్ పోటీలు



కరీంనగర్, జులై 21 (మనం న్యూస్): ఈ నెల 23వ తేదీ నుంచి ఉత్తర తెలంగాణ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను కరీంనగర్ గణేష్ నగర్‌లోని జీఎస్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు రాఘవేంద్ర హాస్పిటల్స్ డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పోటీలకు సంబంధించిన వివరాలను ఆయన అకాడమీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జీఎస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో మరిన్ని పోటీలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎంతోమంది కొత్త క్రీడాకారులకు గొప్ప అవకాశంగా ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని రాష్ట్ర పోటిల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు సత్తా చాటి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. టోర్ని డైరెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ అండర్ 13, 16, 19 కేటగిరిలలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో బాలబాలికలు, పురుషులు, మహిళలకు వేరు వేరుగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటిల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రూపాయలు 25 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, సర్టిఫికేట్లను అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రేపటి లోపు ఎంట్రీ నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 400 ఎంట్రీలు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ సురేందర్ సింగ్, కోఆర్డినేటర్ మద్దెల వికాస్, రాఘవేంద్ర హాస్పిటల్ అడ్మిన్ డి వెంకట్రావు, రజనీకాంత్, కంకటి అనుప్ కుమార్, రాకేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## పూర్వ విద్యార్థికి డాక్టరేట్



జమ్మికుంట, జులై 21 (మనం న్యూస్): కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుందని ఓ గ్రామీణ యువకుడు నిరూపించాడు. ఉన్నత విద్య చదవడానికి గ్రామీణ నేపథ్యం అడ్డుకాదని, కాలం, విధి ఎంత బలహీనంగా మార్చినా సంకల్ప బలముంటే లక్ష్యాలను సాధించడానికి ఏవీ అడ్డురావని యం.డి. హుస్సేన్ అనే యువకుడు నిరూపించి ఆదర్శంగా నిలిచాడు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో ఒక పేద రైతు కుటుంబంలో జన్మించిన హుస్సేన్, చిన్నతనం నుంచి తండ్రికి వ్యవసాయంలో సాయపడుతూ. తన ప్రాథమిక పాఠశాల విద్యను గుండేడులో మాధ్యమిక పాఠశాలను కన్నూర్లో పూర్తి చేశాడు. పాఠశాల విద్య తర్వాత, అతను గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే వరకు టైలరింగ్‌లో సోదరుడికి సహాయ పడ్డాడు. జమ్మికుంటలోని విజ్డమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికాం కంప్యూటర్ పూర్తి చేసిన హుస్సేన్ తన జీవిత లక్ష్య సాధన దిశగా బీజం ఇక్కడే పడిందని, ఈ దిశగా ప్రేరేపించిన, మార్గ నిర్దేశం చేసిన గురువులకు, మిత్రులకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు. డిగ్రీ తర్వాత హైదరాబాదుకు వెళ్లి, అక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి యం.ఏ.(ఇంగ్లీష్), బీ.ఈ.డీ. ఎం.బీ.ఏ. పూర్తి చేశాడు. 2014లో సెట్స్ లో ఉత్తీర్ణత సాధించి, ఇప్పుడు పీహెచ్డీలో రెండవ ర్యాంకుతో తన జీవిత లక్ష్యాన్ని ఛేదించాడు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.డీ. హుస్సేన్కు పీహెచ్డీ లభించినట్లు ప్రొఫెసర్ పి.మల్లా రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు. 'ముస్లిం రైటింగ్ ఇన్ ఇంగ్లీషు: ఎ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇండియన్ ఇంగ్లీషు నవలలు' అనే పేరుతో తన పరిశోధనకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఈ డిగ్రీని డాక్టర్ ఆర్. మేఘనరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, బోఎస్ చైర్పర్సన్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కే.యు. పర్యవేక్షణలో పొందారు.ప్రస్తుతం, యండి హుస్సేన్ హైదరాబాద్లోని జే.బి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్గా, ఇంగ్లీష్ విభాగ అధిపతిగా పనిచేస్తున్నారు. ఎంతో మంది గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలిచిన హుస్సేన్ ను కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రిన్సిపాల్, సహోద్యోగులు, కళాశాల యాజమాన్యం అభినందించారు.

## విద్యారంగానికి అయోధ్య రామారావు సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రోహిత్ రావు




కొత్తపల్లి, జులై 21 (మనం న్యూస్): వాణినికేతన్ విద్యాసంస్థల అధినేత దివంగత చీటి అయోధ్య రామారావు విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్‌రావు అన్నారు. అయోధ్య రామారావు 86వ జయంతి సందర్భంగా స్థానిక వాణినికేతన్ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అయోధ్య రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోహిత్‌రావు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులకు విద్యనందించి ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత అయోధ్య రామారావుకు దక్కిందన్నారు. కరీంనగర్‌లో వాణినికేతన్ విద్యాసంస్థలు స్థాపించి నాణ్యమైన విద్యను అందించి అందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారని కొనియాడారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఇల్లందకుంట, జులై 21 (మనం న్యూస్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలో కనగర్తి, ఇల్లంతకుంట, సిరిసేడు, సీతంపేట, వంతడుపుల, రాజపల్లి గ్రామాల్లోని 14 లబ్ధిదారులకు వారి ఇండ్ల వద్దకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఎలాంటి ఆపద ఉన్న తానున్నానంటూ ఆదుకుంటున్న మనసున్న మహా వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దంసాని విజయకుమార్, దరువుల రమ, ఎక్కేటి సంజీవరెడ్డి, రఫీ ఖాన్, చిన్నరాయుడు, వెంకటస్వామి, ఓదెలు, సదానందం, తిరుపతి, విక్రం, రామ్ స్వరన్ రెడ్డి, రావుల ఎల్లయ్య, కౌశిక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల మానవహారం



జమ్మికుంట, జులై 21 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులు స్థానిక గాంధీ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి ఎండిగ రవీందర్‌రావు, నాయకులు మహిపాల్ రెడ్డి, రాజు, సదయ్య, సతీష్, తిరుపతి, నరేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి జూలై 21 ( మనం న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తం ఉండాలని, ప్రజలకు తగిన విధంగా రక్షణ కల్పించేలా అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంత ప్రజలను ఎగువ ప్రాంతాలకు తరలించడం, గుర్తించిన పునరావస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. రోడ్లపై నీరు చేరిన ప్రాంతాల్లో, బ్రిడ్జిలు, చాప్టలు, చెక్ డ్యాములు, వాగులు, వంకలు మొదలైన వాటిపై నీటి ఓవర్ ఫ్లో ప్రాంతాల యందు, రవాణా సౌకర్యాలు నిలిపివేయాలని, రాకపోకలు నియంత్రణకు పటిష్టమైన బారికేడింగ్, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా చేయాలని, పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి వద్దనే ఉంచాలని, ప్రజలందరూ ఇంటి నుండి బయటకు రావద్దని ఆమె సూచించారు. కాచి వడబోసిన నీరు తాగాలని,, దీనిపై జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల లో మైక్ అనౌన్స్మెంట్ ద్వారా, టామ్ టామ్ ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ముఖ్యంగా ఈ వర్షాల దృష్ట్యా ఎటువంటి పారిశుద్ధ్య లోపాలు లేకుండా బ్లీచింగ్ చల్లించడం, ఎప్పటికప్పుడు చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించడం, లోతట్టు ప్రాంతాల్లో మట్టితో నింపడం ,ఎక్కడ కూడా నీరు నిలవకుండా చేయాలని ఆదేశించారు. మండల పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, డివిజన్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ తమ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో ఒక ఒక కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసుకోవాలని, మండలాల వారీగా ఎప్పటికప్పుడు తగిన సమాచారం జిల్లా యంత్రాంగానికి అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08724-222557కు సమాచారం అందించాలని, ప్రజలకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ గురించి వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.

# గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రెయిన్ కోట్ల పంపిణీ



గోదావరిఖని,జులై 21 (మనం న్యూస్): గోదావరి అర్బన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవం సందర్భంగా గోదావరిఖని శాఖ బ్యాంక్ మేనేజర్ వంగల బలరాం రెడ్డి శుక్రవారం రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వ్యాపారస్తులకు ఎంతో మేలు జరిగే రుణాలను అందిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు మేనేజ్‌మెంట్ ద్వారా చేయడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, సిద్దం శ్రీధర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులవి దిగజారుడు రాజకీయాలు

## బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు



తిమ్మాపూర్, జులై 21 (మనం న్యూస్): దళిత బాంధవులైన సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లపై అసత్య ఆరోపణలు చేసే దిగజారుడు రాజకీయాలను కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు హితవు పలికారు. మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీసెల్ అధ్యక్షుడు కోయాడ మురళి, నాయకులు మేడి అంజయ్య, వంతాడుపుల సంపత్, వడ్లురి శంకర్, మాతంగి లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేసీఆర్ దళిత ఆత్మ గౌరవానికి ప్రతీకగా హైదరాబాద్ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి దళితుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించారన్నారు. రాష్ట్రంలో ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు స్కీం తీసుకొచ్చి ఎంతో మంది కుటుంబాలకు లబ్ధి చేకూర్చిన దళిత బాంధవుడు కేసీఆర్ అని అన్నారు. మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధికి అనునిత్యం ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి పథకంలో తీసుకుపోతున్న నాయకుడు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తోన్న ఎమ్మెల్యేపై నిందలు వేయడం సరైంది కాదన్నారు. రానున్న రోజుల్లో ఇదే విధంగా అసత్య ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పారునంది జలపతి, నగునూరి బాబు,కవ్వంపల్లి అంజి, గంగిపల్లి సంపత్,బోయిని తిరుపతి,దుర్గం అశోక్ కవ్వంపల్లి అంజి, కిన్నెర అంజి, తాళ్లపల్లి నందకిషోర్, గాజసాగర్,రోడ్డ రమేష్, తూర్పాటి అజయ్, అలువాల సంపత్,గోదరి రాజ మల్లయ్య, కనకయ్య, కామెర ప్రభాకర్ దప్పు తిరుపతి, సముద్రాల మల్లేష్, ఎనగందుల నరేష్, సతీష్, అసంపల్లి అశోక్, దుర్గం అభిషేక్, తదిత రులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్

వెల్గటూర్, జులై 21(మనం న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎండ పల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో శ్రీనివాస్ వైద్యాధికారులు రమేష్,శ్రావణ్ కుమార్, లవ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు.వసతి గృహం లో వంట గది ని పరిశీలించారు. హాస్టల్ లో పరిశుభ్రత, దోమలు రాకుండా కిటికీలకు తెరలు ఏర్పాటు చేయాలని.సీజనల్ వ్యాధుల ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని సంక్షేమ అధికారులకు సూచించారు.అనంతరం విద్యార్థుల తో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా

## కలిసిన కాంగ్రెస్ నాయకులు



రామకృష్ణాపూర్, జులై 21 (మనం న్యూస్): మంథని నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామకృష్ణాపూర్ పట్టణ ఇందిరానగర్‌లోశుక్రవారం జరిగిన శుభకార్యానికి హాజరుకాగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నూకల రమేష్, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు గాంధే రామ్ చెందర్, డిసిసి ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,పట్టణ మైనారిటీ అధ్యక్షులు లాడెన్ అనిరుద్, రెవెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాల డిమాండ్

రాజన్న సిరిసిల్ల, జులై 21 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూరు గ్రామంలో ఫోర్జరీ డెత్ సర్టిఫికెట్ తో దళితుల భూమిని దర్జాగా కబ్జా చేశారని బహుజన స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల సంజయ్, ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్ లు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కస్బె కట్కూరు గ్రామంలో దళిత మాదిగ కులానికి చెందిన కొత్తపల్లి లక్ష్మణ్ కు చెందిన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 382, 383, 384 లలో ఇరవై మూడు గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మన్ గౌడ్, తాళ్ళ శ్రీనివాస్, ఇరుగాల శ్రీనివాస్ లు దొంగ డెత్ సర్టిఫికెట్ లు సృష్టించి ముల్ల అజ్జు అనే ఆయనకు విరాసత్ చేయించి, ఆయన పేరు నుండి తాళ్ల శ్రీనివాస్ ఒక కుల సంఘం పేరుతో అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో తంగళ్ళపల్లి తహసీల్దార్ సదానందం, ఆర్ఐ మధులు భూకబ్జా దారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఈ అధికారులు ఇద్దరు కూడా ఎవరూ క్షేత్ర స్థాయికి వెళ్లకుండా ఎలాంటి విచారణ చేయకపోవడం వలననే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. తెలంగాణలోని గ్రామ రెవెన్యూ అధికారులను తొలగించి, వారిని వేరే శాఖలకు బదిలీ చేయడం వల్లనే ఇదంతా జరిగిందన్నారు. తక్షణమే తంగళ్ళపల్లి తహసీల్దార్ సదానందం, ఆర్ఐ మధులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ ధృవ పత్రాలను సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్




కు పాల్పడ్డ మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్, తాళ్లా శ్రీనివాస్, ఇరుగాల శ్రీనివాస్, ముళ్ల అజ్జులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. ఈ భూమికి సంబంధించి దొంగ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని, ధరణిని రద్దు చేయాలన్నారు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని దళితుడైన కొత్తపల్లి లక్ష్మన్ కు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల మంత్రి కేటీఆర్ ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగర్, శోభన్, సందీప్, అనిల్, అభిషేక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌వోలకు శిక్షణ



ఇల్లందకుంట, జులై 21 (మనం న్యూస్): మండల కేంద్రంలో తహసిల్దార్ సురేఖ ఆధ్వర్యంలో బిఎల్వోలకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ 18 సంవత్సరములు పూర్తి అయిన యువతి యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని, ఆయా గ్రామాల పరిధిలోని స్థానిక బిఎల్ఓల దగ్గర ఓటర్ లిస్టును సరిచూసుకొని అందులో ఏవైనా తప్పులు దొర్లినట్లయితే సరిచూసుకోవాలన్నారు. గ్రామంలోని యువత 18 సంవత్సరాలు నిండిన వారు విధిగా ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వరలక్ష్మి, ట్రైనర్స్ భాస్కర్ రెడ్డి, కరుణాకర్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రవి, జూనియర్ అసిస్టెంట్ బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# బోదకాల వ్యాధి నిర్మూలనకు చర్యలు

## కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 21 (మనం న్యూస్)ః జిల్లాలో బోదకాల వ్యాధి నిర్మూలనకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రివాల్ తో కలిసి బోదకాలు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ నుండి జిల్లాలోని ప్రతి గ్రామంలో అందరికీ బోదకాలు వ్యాధి నిర్మూలన మాత్రలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల లోని విద్యార్థులకు మాత్రలు అందించాలని, అంగన్ వాడి టీచర్లు తమ పరిధిలోని ప్రతి ఒక్కరికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శించి మాత్రల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించి అందరూ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రజలకు తెలియజేయాలని, గ్రామపంచాయతీలలో పంచాయితీ కార్యదర్శులు తమ గ్రామాల పరిధిలో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి ఒక్కరికి మాత్రలు అందేలా కృషి చేయాలని, బోదకాలు



వ్యాధిగ్రస్తులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా తదితర విషవ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పొంగి పొర్లుతున్న
# అర్కండ్ల వాగు



శంకరపట్నం, జులై 21 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం అర్కండ్ల వాగు భారీ వర్షాలకు పొంగిపొర్లుతుంది. కన్నాపూర్‌కు వెళ్లే రహదారులు వర్షాకాలం వస్తే చాలు వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెర్ల అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ అర్కండ్ల వాగు వల్ల వస్తోన్న సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఈ పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.

# ఎమ్మెల్యే, మేయర్‌లకు ప్రజల ఇబ్బందులు పట్టవా..?



## డిసిసి అధ్యక్షులు రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జులై 21 (మనం న్యూస్): రామగుండం కార్పొరేషన్ లోని ప్రజల ఇబ్బందులను నగర మేయర్, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. శుక్రవారం 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీలో రాజ్ ఠాకూర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు సరిగా లేకపోవడంతో వర్షానికి గుంతలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని పాలకవర్గాన్ని, కార్పొరేషన్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే మేయర్,శాసనసభ్యులు ఒకసారి 26వ డివిజన్ వెంకటేశ్వర్ల కాలనీ రోడ్లను పరిశీలించాలన్నారు. కాలనీ ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారని పూర్తిగా రోడ్డు బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వెంటనే రోడ్డు వేసి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి,వెంకటరమణ,శ్రీను,కోటగిరి శ్రీనివాసరావు, విక్టర్ ,కనకయ్య,శ్రీనివాస్,సుజిత్,విజయ్,సాధనందం,రాజమౌళి,మోహన్,నరసింహమూర్తి,శైలేజ, స్వప్న,అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని
## పరామర్శించిన రసమయి



శంకరపట్నం, జులై 21 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కత్తెరమల్ల వెంకటయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, నాయకులు కీసర సంపత్, బొజ్జ రవి, పార్థసారథి, చెరుకు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై వెంటనే కేసులు నమోదు చేయాలి

## కరీంనగర్ సిపి సుబ్బారాయుడు

కరీంనగర్ క్రైం, జులై 21 (మనం న్యూస్)ః సైబర్ నేరాలు జరిగిన వెంటనే కేసులను నమోదు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు కమిషనరేట్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వెంటనే కేసులు నమోదు చేయడం ద్వారా సైబర్ నేరాల ద్వారా తస్కరించబడిన డబ్బుల లావాదేవీలను నిలుపుదల చేసి బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందని



చెప్పారు. శుక్రవారం కమిషనరేట్ కేంద్రంలో పోలీసుల అర్ధ వార్షిక నేరసమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని చెప్పారు. శాంతిభద్ర లకు సంబంధించి ఎలాంటి సమాచారం అందిన సత్వరం స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సేవలందించాలని తెలిపారు. పనిచేయని సీసీ కెమెరాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని చెప్పారు ప్రధానంగా ప్రధాన కూడళ్ళల్లోని కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీసీ కెమెరాలు పనితీరును సమీక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిసిన సీసీ కెమెరాలు ప్రతిరోజు పనిచేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. సాంకేతిక కారణాలతో పని చేయకపోయినట్లయితే కమీషనరేట్ కేంద్రానికి వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. వివిధ రకాల కేసుల చేదన కోసం ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు ప్రతి కేసు వివరాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలతో అక్రమ కార్యకలాపాలు నియంత్రణలోకి వస్తాయని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులు పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల పరిష్కారం కోసం ఇరువర్గాలను సంప్రదించాలని తెలిపారు.కొన్ని



సున్నితమైన కేసుల నమోదు విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎస్ శ్రీనివాస్, జి చంద్రమోహన్, అడిషనల్ డిసిపి భీంరావు, ట్రైనీ ఐపీఎస్ అధికారి గీత్ మహేష్ బాబా సాహెబ్, ఎసిపి లు నరేందర్, కరుణాకర్ రావు, విజయ్ కుమార్, మదన్ లాల్, శ్రీనివాస్, సి ప్రతాప్, కాశయ్య జీవన్ రెడ్డి, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడు పంటలు పండించడమే తెలంగాణ రైతాంగ ధ్యేయం

- రైతులకు విద్యుత్ దండగన్న కాం(గెస్ భూస్థాపితం చేద్దాం

- రైతులపై కాంగెస్ ది కపట (పేమ

- కాం(గెస్ పార్టీ నాయకులను

పొలిమేరల నుండి తరిమికొడదాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

ఎలిగేడు,జూలై 21 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రై తన్నలకు 24 గంటల విద్యుత్తును అందించి మూడు పంటలు పండించాలన్న సంక ల్పమే బిఆర్‌ఎస్ లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల పరిధిలో గల సుల్తాన్‌పూర్ రైతు వేదికలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో నిర్వహించిన రైతన్న,మేలుకో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు మూడు పంటలు పండించే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన చేసి నిరంతరం నీరుతో పాటు 24 గంటలు విద్యుత్ ను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే అధికారంలోకి రాకముందే రైతన్నలపై ఉన్న కపట ప్రేమను కాంగ్రెస్ పార్టీ నాయకులు బయటపెట్టారని అన్నారు. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే సరిపోతుంది అని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రైతులను కాల్చుకు తిన్న రాంబదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని కాంగ్రెస్ పాలనలో పవర్ హాలిడేలు క్రాప్ హాలిడేలు ఉండేవని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మూడు గంటలు విద్యుత్‌ను ఇస్తే సరిపోతుంది. అనడం వారి జీవితాలతో చెలగాటం ఆడడం కాంగ్రెస్ నైజం అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికలలో తరిమి కొట్టాలని పేర్కొన్నారు.రైతన్నలపై అనుషిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ అధినేత రేవంత్‌రెడ్డి నిజస్వరూపం బయటపడిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలు ఎండి వారి కంట కన్నీరు వచ్చిందని అన్నారు. రైతులు అప్పులు తెచ్చి మిత్తిలు కట్టలేక గుండెలు అగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెసహ్ పాలనలో రైతులు ఎదుర్కొన్న కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తుచేశారు. తెలంగా రాష్ట్రంలో కరెంటు కష్టాలకు శాశ్వత చమరగీతం పాడాలని ముఖ్యమంత్రి కలలు కన్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగు రంగాన్ని సంక్షేభం నుండి బయట పడేయాలని నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎన్నో విప్లాత్మకమైన పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 4.50 లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డును సృష్టించారని తెలిపారు. 3 పంటలు పండించాలని తెలంగాణ రాష్ట్రం సంకల్పం చేస్తుంటే మూడు గంటలు కరెంటు చాలు అని కాంగ్రెస్ పేర్కొనడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అర్ధరాత్రి అపరాత్రి రైతులు పొలాల వద్దకు వెళ్లి అనేక సందర్భాలలో ప్రాణాలు కోల్పోయారని తిరిగి అదే పునరావృతం చేసే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రైతన్నలను రాజును చేసి వారి ముఖంలో ఆనందాన్ని చూడడమే ముఖ్యమంత్రి సంకల్పమని అందుకే అడుగుమందు నుండి మొదలుకొని వారు పండించిన ధాన్యాన్ని కల్లాల వద్ద కొనుగోలు చేసి వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు యూరియా అడుగుమందు పెటిసైడ్స్ సీడ్స్ లభించేవి కాదని హరి గోసలు పడి పండించిన ధాన్యాన్ని విక్రయించాలన్నా నాన్న అవస్థలు పడేవారని విక్రయించిన ధాన్యానికి తిరిగి డబ్బులు పొందేందుకు బ్యాంకుల వద్ద చెప్పులు లైన్‌లో పెట్టి నిలబడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నం అని పేర్కొన్నారు. అలాంటి కాంగ్రెస్ ను నమ్మి రైతులు ప్రజలు తిరిగి పాత రోజులు రాకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల వద్దకు తీరొక్కావేషాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తున్నారని అలాంటి మాటలు నమ్మి గోసపడవద్దని పేర్కొన్నారు. 60 సంవత్సరాల కాలంలో చేయనటువంటి అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించిన పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ అని ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందిస్తూ నిత్యం రాష్ట్రాన్ని పథంలో పయనింప చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి దాఖలాలు లేవని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని యావత్ భారతదేశం గర్వించదగ్గ స్థాయికి తీసుకువెళ్లిన ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకాన్ని అందించి ప్రజలు ఇబ్బందులు పడద్దని సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ అభివృద్ధి పథకాలలు భారత దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గతంలో గ్రామాలలో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం ప్రతి గ్రామం నుండి మండల హెడ్ కోటర్ వరకు అధునాతన సౌకర్యాలు గల రహదారుల నిర్మాణాలు చేపడుతూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలతో పాటు అంగవైకల్యం,వృద్ధవ్య వికలాంగ ,వితంతు బోదకాలు గీతన్న ఒంటరి మహిళ ఇలా అనేక పెన్షన్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. వీటితో పాటు ప్రజలకు అనేక సౌకర్యాలను కల్పించి మెరుగైన ఆసుపత్రుల సౌకర్యాన్ని ఏర్పాటు చేపడుతున్నామని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఏవిధంగా ఉండేదో ప్రజలకు తెలుసునని ప్రస్తుతం ఎలాంటి సౌకర్యాలు ఆసుప్రతిలలో లభిస్తున్నాయో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీ నుండి మొదలుకొని



ప్రసవం అయ్యేంతవరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహిస్తూ వారికి సాధారణ ప్రసవం నిర్వహించి కేసీఆర్ కిట్లను అందిస్తున్నామని తెలిపరాఉ. రెప్పపాటు కరెంటు పోనీ గ్రామాలను నేడు మనం చూస్తున్నామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు ఉన్న దాఖాలాలు లేవని ప్రస్తుతం ఏ గ్రామంలో కరెంటు కోతలు లేవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి గ్రామంలో కూడలిలలో నలుగురు ఒక చోట చేరిన సందర్భాలలో విస్త ృత ప్రచారాన్ని చేపట్టి తిరిగి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకి మూడోసారి అధికారాన్ని అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేలా పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తిరిగి మూడోసారి అధికారం చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,సింగల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు కొండల్‌రెడ్డి ,రైతు బంధు మండల అధ్యక్షులు సుధాకర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి,సర్పంచ్‌లు బూర్ల సింధుజ(సత్యనారాయణ),స్వప్నకుమార్ యాదవ్,ఎంపిటిసి తుడి లక్ష్మిమురళి,క్లస్టర్ పరిధి గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ లు తానిపర్తి సంజీవ్‌రావు,అశోక్‌రావు,మల్లారెడ్డి,రవీందర్‌రావు,మాజీ సర్పంచ్ పెద్ది సమ్మయ్య,మండల పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు పోచాలు,ప్రవీణ్,బద్దం తిరుపతిరెడ్డి,యూత్ నాయకులు కవ్వంపల్లి అనిల్,వినోద్,గ్రామశాఖ అధ్యక్షులు అనిల్,అమ్ముల శ్రీనివాస్,పంగ రవి,రాజయ్య, రాజయ్య, గ్రామాల బిఆర్‌ఎస్ ప్రతిప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజిపూర్, లక్షెటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన, వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076